షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 240 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 1 అక్టోబర్ 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 240 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 31 july 2024 PAGES : 8 PRICE : 3/-

# దసరా లోపు కొత్త ఉపాధ్యాయులు

- తమ ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యతను ఇస్తోంది
- గ్రూప్ వన్‌పై కీలక ప్రకటన చేసిన సీఎం రేవంత్‌రెడ్డి
- దసరా లోపు 11 వేల మందికి ఉపాధ్యాయ నియామక పత్రాలు అందిస్తాం
- బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో 7,857 పోస్టులను మాత్రమే భర్తీ చేసింది
- కాంగ్రెస్ 30 రోజుల్లోనే 30 వేల ఉద్యోగ నియామక పత్రాలను అందించిందని వెల్లడి
- తక్కువ సమయంలో డీఎస్సీ ఫలితాలు ఇచ్చామన్న ముఖ్యమంత్రి



హైదరాబాద్

టెట్ తర్వాతనే డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. త్వరలోనే గ్రూప్ వన్ ఫలితాలు విడుదల చేస్తామని ప్రకటించారు. ఈరోజు రాష్ట్ర సచివాలయంలో డీఎస్సీ ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం ఉదయం 11 గంటలకు విడుదల చేశారు. నిరుద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడుతూ... విద్యాశాఖ అధికారులు అతి తక్కువ సమయంలో ఉద్యోగాల భర్తీకి కృషి చేశారని అన్నారు. వారికి అభినందనలు తెలిపారు. 26ఆప్షన్ కింద డీఎస్సీ నిర్వహించామని వివరించారు. 1:3ప్రాతిపాదికన ఫలితాల ప్రకటించిన తర్వాత సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుగుతుందని తెలిపారు. దసరా లోపే 9అక్టోబర్ నాడు ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒకే ఒక్క నోటిఫికేషన్ వేసిందని మండిపడ్డారు.మాజీ సీఎం కేసీఆర్ కేవలం 7, 857 టీచర్లను మాత్రమే నియమించారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఖరి వల్ల - మిగతా3లో



# హైడ్రా అంటే కూల్చివేతలే కాదు

- పేదల నివాసాల జోలికి వెళ్లదు..
- మూసీ నది సర్వేల వ్యవహారంపై హైడ్రా కీలక ప్రకటన
- మూసీ నదికి ఇరువైపులా సర్వేలతో హైడ్రాకు సంబంధం లేదు
- అక్కడి నివాసితులను హైడ్రా తరలించడం లేదు
- మూసీ సుందరీకరణ ప్రత్యేక ప్రాజెక్టు
- దీనిని మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చేపడుతోంది

హైదరాబాద్

మూసీ సుందరీకరణలో భాగంగా నది పరీవాహక ప్రాంతాల్లో ఉన్న నివాసాలను కూల్చివేయాలని సర్కారు నిర్ణయించడం, ఆ ఇళ్లకు మార్కింగ్ చేస్తుండటంతో బాధితులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ప్రకటన చేశారు. మూసీ నదికి - మిగతా3లో



## 2047లో వికసిత్ భారత్‌ను ఖర్గే కళ్లారా చూడాలి

- కాంగ్రెస్ అధ్యక్షుడిపై అమిత్ షా నిప్పులు..
- 'కశ్మీర్‌లో ఖర్గే చేసిన వ్యాఖ్యలు విద్వేషంతో కూడుకున్నవి
- ఖర్గే హుందాతనంగా వ్యవహరిస్తారని భావించా. ఆయన ఇతర కాంగ్రెస్ నేతల మాదిరిగా మాట్లాడారు.
- ఆ పార్టీ నేతలకు మోదీ గురించి ఆలోచించడం తప్ప మరో ఆలోచన లేదు

## మతాన్ని, రాజకీయాలను కలపవద్దు

- కనీసం దేవుళ్లనైనా రాజకీయాలకు దూరం పెట్టండి
- తిరుమల లడ్డూ కల్తీపై పిటిషన్లు... సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- తిరుమల లడ్డూ తయారీలో జంతు నెయ్యిని వాడినట్లు వస్తున్న ఆరోపణలపై సమగ్రమైన రీతిలో ఆధారాలు లేవు
- తిరుమల లడ్డూ వివాదంపై దాఖలైన పిటీషన్లపై ఇవాళ సుప్రీంకోర్టు విచారణ
- అలాంటి సందర్భంలో సీఎం చంద్రబాబు ఎలా పబ్లిక్‌గా ప్రకటన చేశారు
- తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడారన్న సీఎం చంద్రబాబు
- గత ప్రభుత్వ హయాంలోనే ఇదంతా జరిగిందని ఆరోపణ
- సుప్రీంకోర్టును ఆశ్రయించిన వైవీ సుబ్బారెడ్డి తదితరులు

-2లో






## హర్యానా, జమ్మూకశ్మీర్‌లో అధికారం కాంగ్రెస్‌దే

- పార్టీ సీనియర్ నేత, రాజ్యసభ ఎంపీ జైరామ్ రమేష్
- "హర్యానాలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం
- రైతులకు అన్యాయం జరిగింది. రెజ్లర్లపై వివక్ష నడుస్తోంది
- హర్యానాలో కాంగ్రెస్ పార్టీ నినాదం ఇదే"
- జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ



## మూసీ ప్రాజెక్ట్ పెద్ద స్కామ్

- కూల్చివేతలే ఇందిరమ్మ రాజ్యమా..?
- కాంగ్రెస్ సర్కారును నిలదీసిన కేటీఆర్
- మేం మొత్తం దేశంలో ఉండే అన్ని ప్రాజెక్టుల వివరాలు తెప్పించాం
- నామామీ గంగే డీపీఆర్, ప్రాజెక్ట్ వివరాలు.. ప్రాజెక్టు పూర్వపరాలు తెప్పించాం.
- జీహెచ్ఎంసీ ఆఫీస్ కూడా నాలాపైనే ఉన్నది
- మరి ఇతరులకు సుద్దులు చెప్పే ముందు నీకాడికేలి మొదలిపెట్టాలి కదా
- 'మంత్రులు వచ్చి మూసీ గొప్పదనం ఎందుకు చెప్పడం లేదు. మూసీ ఎంత జనరంజక ప్రాజెక్టు.. అద్భుతమైన ప్రాజెక్టో..

హైదరాబాద్

కూల్చివేతలే ఇందిరమ్మ రాజ్యమా? అంటూ కాంగ్రెస్ సర్కారుపై బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల తారకరామారావు ధ్వజమెత్తారు. హైడ్రా కూల్చివేతలు, మూసి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఇందిరమ్మ రాజ్యం అన్నరు. - మిగతా3లో

# రుణమాఫీ కానివారికి గుడ్‌న్యూస్

- రేషన్ కార్డులేని రైతుల రుణమాఫీకి లైన్ క్లియర్
- గ్రామాల వారీగా రేషన్ కార్డులేని రైతు కుటుంబాల నిర్ధారణ పూర్తి
- రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షలకుపైగా రేషన్ కార్డు లేక రుణమాఫీ కానీ రైతులున్నట్లు ప్రభుత్వం గుర్తింపు
- కేవలం రూ. 2 లక్షల లోపు ఉన్నవారికే రుణమాఫీ సాయం అందినట్లు సమాచారం



హైదరాబాద్

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి దోహదపడిన అంశాల్లో రైతు రుణమాఫీ ప్రధానమైనది. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రైతు రుణమాఫీ హామీని నెరవేర్చేందుకు కృషి చేశారు. మూడు విడతల్లో రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేసింది. మొదటి విడతలో లక్ష, రెండో విడతలో లక్షన్నర, మూడో విడుతలో రెండు లక్షల మేర రుణమాఫీ చేసింది. అయితే కొన్ని కారణాల వల్ల కొంత మంది రైతులకు రుణమాఫీ జరగలేదు. ఆధార్ కార్డులు, బ్యాంకు పాస్‌బుక్‌లలో పేర్లు తప్పు కారణంగా కొందరు రైతులకు రుణమాఫీ కాలేదు. రేషన్ కార్డు ఉన్న వారికి రుణమాఫీ అవుతుందని రుణమాఫీలో ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాల్లో ఉంది. దీంతో రేషన్ కార్డులు లేని కారణంగా మరికొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదు. ఈ క్రమంలో రుణమాఫీ కానీ రైతులకు సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. రేషన్ కార్డులేని రైతుల రుణమాఫీకి లైన్ క్లియర్ అయ్యింది. దీనిపై క్షేత్ర స్థాయిలో లెక్కలను సర్కారు బయటకు తీసింది. గ్రామాల వారీగా రేషన్ కార్డులేని రైతు కుటుంబాల నిర్ధారణ - మిగతా3లో

## హైవే పెట్రోలింగ్ వెహికల్ కు బ్రతికి ఉన్న

# శునకాన్ని కట్టేసి రోడ్డుపై లాక్కెల్తున్న సిబ్బంది





**షణ్ముఖ వెలుగు టేక్మాల్ ప్రతినిధి సెప్టెంబరు 30:** సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గ అల్లా దుర్గం మండల పరిధిలోని గడి పెద్దాపూర్ నేషనల్ హైవే 161పై హైవే పెట్రోలింగ్ సిబ్బంది వెహికల్ కు బ్రతికి ఉన్న శునకాన్ని కట్టి రోడ్డుపై గుంజు కెల్లుతున్న పరిస్థితి చూసిన షణ్ముఖ వెలుగు దినపత్రిక విలేఖరి ఆపి ఎందుకు ఇలా తీసుకెళ్తున్నారు రోడ్డు పైన అని ప్రశ్నించగా అక్కడ ఉన్న నేషనల్ హైవే పెట్రోలింగ్ సూపర్ వైజర్ మీకెందుకండీ మాకు ఇలా సులువుగా అనిపించింది అందుకే ఇలా కట్టి తీసుకెళ్తున్నాం. మీరెవరు అడగడానికి అని ఎదురు ప్రశ్నించాడు మీ ఇన్చార్జి నంబర్ ఇవ్వండి ఇలాగే తీసుకెళు ్ళమని అన్నారా అని అడుగుదాం అంటే మాకు ట్రైనింగ్ లో ఇలానే చెప్పారు ఇలానే తీసుకెళ్తాం మీకెందుకండీ అని ఎదురు ప్రశ్నించారు దీనిపై నేషనల్ హైవే సిబ్బంది ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే

## విద్యతో పాటు మానవతా విలువలను

# పెంపొందిస్తున్న యూరో కిడ్స్ యాజమాన్యం







యూరో కిడ్స్ "దానోత్సవం"లో పాల్గొన్న కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి

పలు అనాధాశ్రమాలకు పుస్తకాలు నిత్యావసర సరుకులను పంపిణీ చేసిన యూరో కిడ్స్ యాజమాన్యం

**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి సెప్టెంబరు 30:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఐదవ డివిజన్ పరిధిలోని యూరో కిడ్స్ పాఠశాలలో ప్రిన్సిపాల్ దీపం గోయల్ ఆధ్వర్యంలో "దాన ఉత్సవ్" కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల లోని విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను భాగస్వామ్యం చేస్తూ పలు అనాధాశ్రమాలకు పుస్తకాలు నిత్యావసర సరుకులు మొదలైనవి దానం చేయడమే ముఖ్య ఉద్దేశం గా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి పాల్గొని లాలన అనాధాశ్రమం విద్యార్థులకు నిత్యవసర సామాగ్రి పుస్తకాలు తదితర వస్తువులను అనాధ ఆశ్రమ విద్యార్థులకు అందించారు. విద్యార్థులకు చిన్న నాటి నుండి ఇతరులకు సహాయం చేయడాన్ని నేర్పిస్తూ ఉన్నత విలువలను పెంపొందిస్తున్నందుకు యూరో కిడ్స్ యాజమాన్యాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో యూరో కిడ్స్ స్కూల్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు లాలన ఆర్గనైజేషన్ అనాధాశ్రమం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### పురపాలక సంఘ కౌన్సిల్ అత్యవసర సమావేశం జరిగినది.



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 30:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ పురపాలక సంఘం కార్యాలయంలో చైర్ పర్సన్ అన్నం లావణ్య అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించారు సమావేశంలో పదిహేను అంశాలను పొందుపరచగా కొన్ని అంశాలను మెజారిటీ కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి అన్నం లావణ్య మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్ మున్సిపల్ కమిషనర్ శ్రీ బట్టు తిరుపతి టిపిఓ ఎ. ప్రవీణ్ కుమార్ జెఎఓ వి. శివకుమార్ టిపియస్ శ్రీమతి రమ్య ఎఇ శ్రీమతి జె.లక్ష్మీ టి అరుణ్ కుమార్ కౌన్సిలర్ లు కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో

# మెట్ పల్లి యువకుల శ్రమదానం





**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి సెప్టెంబరు 30:** స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ తో కలిసి పట్టణ యువకులు స్వచ్ఛందంగా న్యూ బస్టాండ్ ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలను శుభ్రపరిచారు ఈ కార్యక్రమంలో పట్టణ యువకులు పాల్గొనగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మెట్ పల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ దేవరాజు ఇన్చార్జి సానిటరీ ఇన్ స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ నిజాం అశోక్ ప్రజలు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి 10 వ అథ్లెటిక్స్

# పోటీల కొరకు కోరుట్ల లో జిల్లా స్థాయి పోటీలు



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి సెప్టెంబరు 30:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని మినీ స్టేడియంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు కోరుట్ల స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం రోజు నిర్వహించారు . ఈ పోటీలను మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య అనిల్ డాక్టర్ నడికట్ల సంతోష్ తో కలిసి సంయుక్తంగా పోటీలను ప్రారంభించారు తదనంతరం అన్నం అనిల్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చిన్నతనం నుండి క్రీడల పట్ల దృష్టి సారించాలని కోరారు డాక్టర్ నడికట్ల సంతోష్ మాట్లాడుతూ దేశ ప్రతిష్టను పెంచేది క్రీడాకారులని క్రీడల వల్ల మానసిక ఉల్లాసం పెంపొందుతుందని స్నేహ భావం ఏర్పడుతుంది అని అన్నారు జిల్లా అథ్లెటిక్స్ సెక్రెటరీ ఏలేటి ముత్తయ్య రెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామాల క్రీడలను వెలికి తీసే ఉద్దేశంతో ఈ క్రీడలు ఉపయోగపడతాయని తెలిపారు ఈ క్రీడా పోటీలు రన్నింగ్ 60, 100 ,200,1000 ,1500 మీటర్లు రన్నింగ్ షాట్ ఫుట్ కిడ్స్ జావెలిన్ త్రో 14 ,16, 18, 20 సంవత్సరాల బాల బాలికలకు ఈ పోటీలు నిర్వహించారు ఈ క్రీడా పోటీలలో 820 మంది క్రీడాకారులు పాల్గొన్నారని వీరికి బహుమతులు మెరిట్ సర్టిఫికెట్స్ మెడల్స్ పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ అందించామని తెలిపారు.

### కొలనుపాక ముదిరాజ్ సంఘం ఎన్నిక



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి సెప్టెంబరు 30:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామ ముదిరాజ్ సంఘం నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బెదిరిపోయిన సిద్ధి రాములు ఉపాధ్యక్షులుగా చెవ్వ రాజు గోనెల సోములు ప్రధాన కార్యదర్శిగా బెదరబోయిన వెంకటేష్ కోశాధికారిగా పొన్నబోయిన బాలరాజు సహాయ కార్యదర్శిగా బెదిరబోయిన శ్రీశైలం కమిటీ సభ్యులుగా గుండెన కనకయ్య తలారి నవీన్ చిట్టబోయిన చంద్రం మామిండ్ల నరసింహులు బెదర బోయిన ప్రకాష్ తలారి నరేష్ లు ఎన్నికయ్యారు.

### కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేసిన వడ్డెర సంఘం



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి సెప్టెంబరు 30:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో వడ్డెర మఠానికి చెందిన ఐదు ఎకరాల భూమి అన్యాక్రాంతం అయిందని ఆరోపిస్తూ తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎత్తరి గణేష్ వల్లెపు నరసింహులు గ్రీవెన్స్ లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కు అలాగే ఆలేరు తహసిల్దార్ కు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. కొలనుపాక గ్రామంలో వడ్డెర కులానికి చెందిన వడ్డెర మఠం నక్క నారాయణ గుడి సర్వేనెంబర్ 86, 87లో 5 ఎకరాల భూమి వడ్డెర కులానికి చెందిందని తదితర విషయాలను వినతి పత్రంలో పేర్కొన్నారు. అన్యాక్రాంతమైన వడ్డెర మఠానికి చెందిన భూమిలో గుడి నిర్మాణానికి కృషి చేయాలని అధికారులను వేడుకున్నారు. వల్లెపు నరసింహులు ఓర్సు నరసయ్య వల్లభ పరశురాములు ఒర్సు పెద్ద నరసయ్య వల్లెపు బాబు వల్లెపు ఎల్లయ్య శివరాత్రి మల్లేష్ వల్లెపు బూరు మల్లయ్య పల్లపు సాయిలు ఓర్సు ఎల్లయ్య తదితరులు వినతి పత్రం అందజేసిన వారిలో ఉన్నారు.

### ఇందిరా పార్క్ ధర్నాకు బయలుదేరిన భువనగిరి జిల్లా ఇఫ్టూ శ్రేణులు



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి సెప్టెంబరు 30:** రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహిస్తున్న ధర్నాకు యాదాద్రి భువనగిరి జిల్లా ఇఫ్టూ శ్రేణులు ఆలేరు నుండి సోమవారం బయలుదేరారు. నాలుగు లేబర్ కోడ్ లు మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నాను తలపెట్టారు. ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు పద్మ సుదర్శన్ నాయకులు ఎలగందుల సిద్దులు కొంగరి సాయిరాం ఎర్రంబెల్లి ఐలయ్య తమ్మడి రమేష్ పుప్పాల నరసింహులు చిరబోయిన రాజయ్య సాదుల శ్రీకాంత్ చిరబోయిన కొమురయ్య నల్ల నర్సింగరావు తదితరులు ధర్నాకు బయలుదేరిన వారిలో ఉన్నారు.

### రోడ్డు ప్రమాదంలో మాజీ వైస్ ఎంపీపీ బండం పుష్పలత మృతి





**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి సెప్టెంబరు 30:** భూపాలపల్లి జిల్లా మహాదేవ్ పూర్ మండలం బొమ్మపూర్ గ్రామం దివంగత బిఆర్ఎస్ నేత బండం లక్ష్మా రెడ్డి సతీమణి మహాదేవపూర్ మాజీ వైస్ ఎంపిపి బండం పుష్పలత హైదరాబాద్ లో సోమవారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు . తన స్వగ్రామం బొమ్మపూర్ లో విషాదఛాయలు అలుముకున్నాయి.

### అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిపిఓ



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి సెప్టెంబరు 30:** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చల్ల మధుసూదన్ ఆదేశానుసారం ఎన్క్వాస్ మేనేజ్ మెంట్ టీమ్ మేనేజర్ ఎన్ హెచ్ ఎం డిపిఓ చిరంజీవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంబటి పల్లి ని సందర్శించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందించే సేవలను గూర్చి తెలుసుకొని పేషెంట్ నమోదు ప్రక్రియ అన్ని రకాల పరీక్షలు జరుగుతున్నాయా అలాగే సేవలు అందుతున్నాయా అన్ని రకాల పరికరాలు ఉన్నాయా లేదా అనేది కొనుగోలు చేసుకుని అన్ని క్రమ పద్ధతిగా ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డిడిఓ డాక్టర్ మౌనిక డాక్టర్ సందీప్ డాక్టర్ జగదీష్ ఖన్నా డాక్టర్ విజయకుమార్ డాక్టర్ రఘురామన్ సోనాజీ హెచ్ ఇ ఓ సూపర్ వైజర్ లు మషూక్ అలీ లక్ష్మి సత్యనారాయణ హెచ్ఏ స్టాఫ్ నర్స్ లు స్వప్న మరియు ఫార్మసిస్ట్ లక్ష్మి ఏ ఎన్ఎం లు సుజాత పద్మ కనకదుర్గ శైలజ స్వరూప రాణి ఆదిలక్ష్మి పుష్ప డీఈఓ సౌమ్య పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి సెప్టెంబరు 30:** ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు అడ్డగూడూరు ఎస్సై డి నాగరాజు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. అడ్డగూడూరు మండలం అజీంపేట మూసి వాగు నుంచి అజీంపేట్ గ్రామానికి చెందిన కన్నెబోయిన వెంకటేష్ తండ్రి రాములు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా తన సొంత ట్రాక్టర్ తో మూసి వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నాడని సమాచారం మేరకు అక్కడికి వెళ్లి ట్రాక్టర్ ను పట్టుకొని అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్ ను సీజ్ చేశామని తెలిపారు.

## మెట్ పల్లి లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం సమావేశం



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి సెప్టెంబరు 30:** మెట్ పల్లి పట్టణంలో సోమవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లా వెంకట్ అధ్యక్షతన బీసీ కుల గణన రౌండ్ టేబుల్ సమావేశం మెట్ పల్లి వాసవి గార్డెన్ లో ముఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజాల శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి సెప్టెంబరు 30:** తెలంగాణ రాష్ట్ర భారీ నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి మరణించగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సోమవారం మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇంట్లో పురుషోత్తం రెడ్డికి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు విలేకరులతో మాట్లాడుతూ పురుషోత్తం రెడ్డి మరణం చాలా బాధాకరమని అన్నారు పరామర్శించిన వారిలో కృష్ణారావు తో పాటు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలాల జలపతి రెడ్డి ఉన్నారు

## ఎస్ జి టి ఫలితాలలో ఉద్యోగం సాధించిన అడ్డ గూడూరు మండల వాసులు



**షణ్ముఖ వెలుగు ప్రతినిధి అడ్డ గూడూరు సెప్టెంబరు 30:** రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన డియస్సీలో సెకండరీ గ్రేడ్ టీచర్ ఫలితాల్లో యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గుడూరు మండలానికి కి చెందిన పలువురు ప్రతిభను కనబరిచారు. వారిలో లక్ష్మీదేవి కాల్వకు చెందిన బండి నాగరాజ జిల్లా 3వ ర్యాంక్ అడ్డ గూడూరు గ్రామానికి చెందిన తుప్పతి గిరి 19 వ ర్యాంక్ జానకి పురం కి చెందిన గోడిషాల నాగరాజ 26 ర్యాంక్ అడ్డ గూడూరు గ్రామానికి చెందిన ఆసర్ల మహేశ్వరి 38వ ర్యాంక్ జానకి పురం కి చెందిన ఉమేష్ 77 ర్యాంక్ సాధించి ప్రతిభను కనబరిచారు. ఎస్ జి టి లో ప్రభుత్వం ఉద్యోగం వచ్చిన సందర్భంగా వారిని ప్రజా ప్రతినిధులు కుటుంబ సభ్యులు మిత్రులు గ్రామ ప్రజలు అభినందించారు

## దీప్తిశ్రీనగర్ సిబిఆర్ ఇంక్లేవ్ అపార్ట్ మెంట్ లో యువతి దారుణ హత్య



**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి సెప్టెంబరు 30:** దీప్తి శ్రీనగర్ మియాపూర్ లోని సిబిఆర్ ఇంక్లేవ్ అపార్ట్మెంట్ లో యువతి దారుణ హత్య గురైంది. మృతురాలి పేరు బండి స్పందన ఆమె దీప్తి శ్రీనగర్ మియాపూర్ లోని అదే కాలనీలో నివసించే వారణాసి వినయ్ కుమార్ తో ఆగస్టు 4 2022న వివాహం చేసుకుంది. పెళ్లయిన తర్వాత ఒకరితో మరొకరు గొడవపడి విడివిడిగా ఉంటున్నారు. గుర్తుతెలియని వ్యక్తులు మొద్దుబారిన ఆయుధంతో తల మీద కొట్టడంతో ఆమె అక్కడికక్కడనే మృతి చెందగా నిందితులు తాళం వేసి బయటకు వెళ్లిపోయారు. టీచర్ గా పనిచేస్తున్న మృతురాలి తల్లి నమృత ఇంటికి వచ్చి మృతురాలికి ఫోన్ చేయగా ఆమె స్పందించలేదు. ఆపై తల్లి నమృత తలుపులు పగులగొట్టి కూతురి మృతిని గుర్తించింది వెంటనే పోలీసులకు సమాచారం అందించింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని చేరుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# సనాతన ధర్మ బోర్డు ను ప్రకటించాలని డిమాండ్ చేస్తున్న విశ్వహిందూ పరిషత్






**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి సెప్టెంబరు 30:** తిరుమల లడ్డు కల్తీ విషయంలో బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలని దేవాలయాల నిర్వహణను ప్రభుత్వ నియంత్రణ నుండి భక్త సమాజానికి అప్పగించాలని డిమాండ్లతో విశ్వహిందూ పరిషత్ సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ల ఎదురుగా నిరసన తెలుపాలని పిలుపునివ్వగా జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఎదురుగా పూజ్య స్వామీజీల వివిధ హిందూ ధార్మిక సంస్థల నాయకులతో విహెచ్ పి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు . ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని మండలాల నుండి కార్యకర్తలు పాల్గొని తమ నిరసనను తెలిపారు ఈ సందర్భంగా నిరసనలో పాల్గొన్న పలువురు వక్తలు మాట్లాడుతూ హిందూ సమాజం సంఘటితమై ధర్మంపై జరిగే దాడులను సమైక్యంగా ఎదుర్కోవాలని కుల వర్గాలకు అతీతంగా అందరూ దేవాలయాల నిర్వహణ విషయంలో ప్రభుత్వ జోక్యం పై ముందుకు వచ్చి పోరాడాలని పిలుపు ఇస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో పూజ్య స్వామీజీలు జగదీశ్వరానంద స్వామి, హారతి మాతాజీ ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘ్ చాలక్ డాక్టర్ శంకర్ జి విభాగ సహ కార్యవాహ గోనె భూమయ్య జీ, ముదిగంటి రవీందర్ రెడ్డి విహెచ్ పి జిల్లా అధ్యక్షులు పద్మాకర్ జి ఉపాధ్యక్షులు పోహార్ తుకారాం జి జిల్లా కార్యదర్శి గజం రాజు సహ కార్యదర్శులు గాజోజు సంతోష్ బెజ్జంకి సుభాష్ గోరక్ష ఆడెపు నరేష్ నగర అధ్యక్షులు జిట్ట వేణి అరుణ్ కుమార్ ఊట్నూరు వినయ్ మహేందర్ ఎసిఎస్ రాజు మాడి శెట్టి మల్లేష్ సిపెల్లి రవీందర్ అంకరి సుధాకర్ కిషోర్ సింగ్ కస్తూరి లక్ష్మణ్ బిట్టు ముదిగంటి ఉమా బీరెల్లి స్వప్న వీరబత్తిని కవోష్ణ మల్లేశ్వరి స్రవంతి హిందూ వాహిని రాష్ట్ర కో కన్వీనర్ వేముల సంతోష్ జి జగిత్యాల జిల్లా హిందు వాహిని అధ్యక్షుడు కొండబత్తిని అమర్ నాథ్ కోరుట్ల పట్టణ హిందూ వాహిని అధ్యక్షుడు బాలె మహేష్ కుమార్ జిల్లా యువహహిని ప్రముఖ కునరపు గణేష్ కోరుట్ల బిజెపి నాయకులు గుద్దేటి రాజేందర్ మిట్టపల్లి రమణ హిందూ సంఘాల నాయకులు వివిధ మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## మన్నెగూడెం జెడ్పిహెచ్ఎస్ నుండి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడుకోలు సన్మానం





**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు సెప్టెంబరు 30:** జగిత్యాల జిల్లా భీమారం మండలంలోని మన్నె గూడెం జడ్పి హెచ్ ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులు గా పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన హిందీ ఉపాధ్యాయులు పవర్ సురేష్ సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు వెంకటేష్ రికార్డ్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమారం మండల ఇంచార్జి విద్యాధికారి మధుసూదన్ రెడ్డి అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కస్తూరి ఉపాధ్యాయులు గుర్రాల హరి కృష్ణ లక్ష్మి నారాయణ శశాంక్ బాలకిషన్ చంద్రశేఖర్ పాషా లతో పాటు పాఠశాలలోని అన్ని తరగతుల విద్యార్థిని విద్యార్థులు మధ్యాహ్న భోజన సభ్యులు స్కావెంజర్ లు ఘనంగా సన్మానించి ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు.

అదే విధంగా బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి మండల ఎం ఇఒ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కొత్త గా హిందీ ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన సయీద్ పాషా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై నందున వారిని అలయన్స్ క్లబ్ మన్నెగూడెం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమారం మండల ఇంచార్జి విద్యాధికారి మధుసూదన్ రెడ్డి ఉపాధ్యాయులు గుర్రాల హరి కృష్ణ లక్ష్మి నారాయణ శశాంక్ బాలకిషన్ చంద్రశేఖర్ పాషా విద్యార్థుల తో పాటు అలయన్స్ క్లబ్ మన్నెగూడెం సభ్యులు కోయిల్ కర్ అంకుష్ నరేష్ కొక్కుల శంకర్ గౌరి భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం








**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 30:** మెట్ పల్లి పట్టణంలోని విఆర్ ఎమ్ గార్డెన్ లో ఆదివారం జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా మైలారపు లింబాద్రి ఘనంగా ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జూవ్వాడి నర్సింగ్ రావు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి వేములవాడ రాజరాజేశ్వర సత్రం అధ్యక్షులు బుస్స శ్రీనివాస్ జగిత్యాల కోరుట్ల మెట్ పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఊటూరి నవీన్ మోటూరి రాజు మైలారపు రాంబాబు రాష్ట్ర ఆర్యవైశ్య నాయకులు కన్న కృష్ణ ధర్మపురి కూరగాయల సంతోష్ తదితరులు పాల్గొన్నారు మైలారపు లింబాద్రి ప్రమాణస్వ కార్యక్రమం సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అందరూ ఏకతాటిపైకి వచ్చి మన జాతి ఔన్నత్యం కాపాడుకోవాలని పొట్టి శ్రీరాములు పేరు పైన ఉన్న తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే జీవో విడుదల చేసిందో ఆ జీవో ను ఉపసంహరించుకుని వైశ్య జాతి నాయకుడి పేరు తొలగించకుండా చూడాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఆ విజ్ఞప్తి ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగ్ రావు ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి మా సమస్యను పరిష్కరించాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్యుల తరపున వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో మీ ఆర్యవైశ్యులకు ఏ కష్టం వచ్చినా నేను ముందుండి ఆ సమస్యను పరిష్కరిస్తానని అలాగే నియోజకవర్గంలోని మూడు వ్యవసాయ మార్కెట్ కమిటీలలో మీ ఆర్యవైశ్యులకు ఒక్కరి చొప్పున డైరెక్టర్ పదవులు కేటాయించడం జరుగుతుంది అని అలాగే లో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఆర్యవైశ్యులకు తగిన ప్రాధాన్యత గుర్తింపును ఇస్తానని తెలుగు యూనివర్సిటీ ఉన్న పొట్టి శ్రీరాములు పేరును మార్చకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని సభాముఖంగా ఆర్యవైశ్యులకు హామీ ఇచ్చారు అనంతరం రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ జిల్లా అధ్యక్షుడిగా మైలారపు లింబాద్రి చే ప్రమాణ స్వీకారం చేయించారు కార్యదర్శిగా బుడికే శ్రీకాంత్ కోశాధికారిగా పల్లెర్ల రాజయ్య మహిళా సంఘం అధ్యక్షురాలు గా దువ్వ లావణ్య యువజన సంఘం అధ్యక్షులుగా కాసం రాజశేఖర్ సేవాదళ్ అధ్యక్షుడుగా బూసం సతీష్ కోరుట్ల నియోజకవర్గ ఆర్యవైశ్య రాజకీయ కమిటీ ఇంచార్జి బాశెట్టి హరీష్ ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వాసవి దేవాలయ అధ్యక్షుడు చాడ సురేష్ గార్డెన్ అధ్యక్షుడు కోట కిరణ్ సీనియర్ నాయకులు కోరుట్ల నియోజకవర్గ ఆర్యవైశ్య రాజకీయ కమిటీ ఇంచార్జి బాశెట్టి హరీష్ గంప శ్రీనివాస్ కటకం శంకర్ పాంపట్టి అమర్ నాథ్ చాడ చందు వెలుగందుల లక్ష్మీ నరసయ్య రావికంటి పవన్ కుమార్ ఎలిమి రవి వెంకటాపూర్ వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ కటకం రాకేష్ జగిత్యాల చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కంటాల శ్రీనివాస్ కమ్మర్ పల్లి ఆర్యవైశ్య సంఘం నాయకులు నల్ల గణేష్ గుప్తా మరియు జగిత్యాల జిల్లాలోనీ అన్ని మండలాల పట్టణాల అధ్యక్ష కార్యవర్గం తో పాటు పక్కనే ఉన్న నిజామాబాద్ జిల్లా కరీంనగర్ జిల్లాకు సంబంధించిన ఆర్యవైశ్యులు సుమారు మూడువేల కు పైగానే ఆర్యవైశ్యులు ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు

# మతాన్ని, రాజకీయాలను కలపవద్దు

**న్యూఢిల్లీ:** కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడారంటూ ఏపీ ప్రభుత్వం ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. దాంతో వైసీపీ ఎంపీ, టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తదితరులు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్యస్వామి కూడా పిటిషన్ వేశారు. ఈ పిటిషన్లపై సుప్రీంకోర్టు నేడు విచారణ చేపట్టింది.

మతాన్ని, రాజకీయాలను కలపవద్దు అని, కనీసం దేవుళ్లను రాజకీయాలకు దూరంగా పెట్టాలని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. తిరుమల లడ్డూ వివాదంపై దాఖలైన పిటీషన్లపై ఇవాళ సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. లడ్డూలో జంతు కొవ్వు వాడినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఈ అంశాన్ని ఇవాళ సుప్రీం విచారించింది. జస్టిస్ బీఆర్ గవాయి, కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఆ పిటీషన్లపై వాదనలు చేపట్టింది. తిరుమల లడ్డూ తయారీలో జంతు నెయ్యిని వాడినట్లు వస్తున్న ఆరోపణలపై సమగ్రమైన రీతిలో ఆధారాలు లేవని కోర్టు చెప్పింది. అలాంటి సందర్భంలో సీఎం చంద్రబాబు ఎలా పబ్లిక్‌గా ప్రకటన చేశారని కోర్టు ప్రశ్నించింది. ఇది కోట్ల మంది భక్తుల మనోభావాలతో ముడిపడిన వ్యవహారం అని, రెండో అభిప్రాయం తీసుకోకుండానే రాష్ట్ర ముఖ్యమంత్రి మీడియాతో ఎలా మాట్లాడారని ఆక్షేపించింది. కనీసం దేవుడ్ని అయినా రాజకీయాలకు దూరంగా ఉంచాలని సుప్రీం ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి వాడారన్న దానికి ఆధారాలు ఏంటి? అని సూటిగా ప్రశ్నించింది.




వాదనల సందర్భంగా... ఎన్ని నెయ్యి టాంకర్లు వినియోగించారన్న వివరాలను టీటీడీ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. జూన్ నుంచి జులై వరకు ఎన్ని నెయ్యి ట్యాంకర్లు వాడారో వివరించారు. లడ్డూ నాణ్యతపై ఫిర్యాదులు రావడంతో అధికారులు తనిఖీ చేసి, నెయ్యి సరఫరా చేస్తున్న ఏఆర్ ఫుడ్స్ కు చెందిన ట్యాంకర్లను పరీక్షకు పంపారని టీటీడీ తరఫు న్యాయవాది వెల్లడించారు. ఆ రిపోర్టు ఆధారంగానే, లడ్డూలో కల్తీ నెయ్యి వాడినట్టు నిర్ధారణకు వచ్చారని తెలిపారు.

జస్టిస్ గవాయి మాట్లాడుతూ.. జంతు కొవ్వును వాడినట్లు వస్తున్న ఆరోపణలకు సంబంధించిన ఆధారాలు ఏమైనా ఉన్నాయా అని కోర్టు సీఎం చంద్రబాబును ప్రశ్నించింది. నివేదికల ప్రకారమే నెయ్యి శ్యాంపిళ్లను తిరస్కరించినట్లు జస్టిస్ విశ్వనాథన్ చెప్పారు. ఇలాంటి సందర్భంలో ఎందుకు మీరు మీడియా ముందు మాట్లాడాల్సి వచ్చిందని కోర్టు అడిగింది. విచారణకు ఆదేశించిన మీరే, ఎందుకు మీడియా ముందు ఆరోపణలు చేశారని ఏపీ సీఎంను జడ్జి ప్రశ్నించారు. అందుకే కనీసం దేవుళ్లను రాజకీయాలకు దూరంగా పెట్టాలని కోర్టు అభిప్రాయపడింది. కేవలం ఒక్క ల్యాబ్ లోనే కాకుండా... ఘజియాబాద్, మైసూర్ లలో ఉన్న ల్యాబ్ లలో నెయ్యి శాంపిల్స్ ను ఎందుకు పరీక్ష చేయించలేదు? దర్యాప్తు పూర్తి కాకుండానే కల్తీ జరిగిందని ఎలా చెబుతారు? అని ప్రశ్నించింది. అనంతరం తదుపరి విచారణను అక్టోబరు 3కి వాయిదా వేసింది.

తిరుమల లడ్డూలో చేప నూనె, బీఫ్, పంది కొవ్వు ఉన్నట్లు గుజరాత్‌కు చెందిన ఓ ల్యాబ్ తన రిపోర్టులో పేర్కొన్నది. దీంతో ఈ వివాదం తీవ్రతరమైంది. లడ్డూల తయారీ కోసం గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం నాణ్యత లేని నెయ్యిని వాడినట్లు ఇటీవల ఏపీ సీఎం చంద్రబాబు ఆరోపనలు చేసిన విషయం తెలిసిందే.

# సీనియర్ సిటిజన్లకు శుభవార్త.. మీ కోసం కొత్త రూల్స్

**హైదరాబాద్:** భారతదేశంలో రైళ్లలో ప్రయాణించే వారి సంఖ్య చాలా ఎక్కువగా ఉంటుంది. రోజుకు లక్షల మంది ప్రయాణం చేస్తున్నారంటే అతిశయోక్తి కాదు. ముఖ్యంగా మహా నగరాలకు, పుణ్యక్షేత్రాలకు, పర్యాటక, ఇతర రాష్ట్రాల్లో నివసించే వారు స్వగ్రామాలకు రైళ్లలో వెళ్లేందుకు ఇష్టపడతారు. తక్కువ ఛార్జీతో ఎక్కువ దూరం ప్రయాణించే అవకాశం ఉండటమే ఇందుకు కారణం. అయితే వారికి సీట్లు దొరకడం అనేది పెద్ద ఛాలెంజ్ అనే చెప్పాలి. పండగల సమయంలో పరిస్థితి మరీ దారుణంగా ఉంటుంది. ఇక వృద్ధుల గురించి చెప్పాల్సిన అవసరమే లేదు. దూరం ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చి లోయర్ బెర్త్ దొరకకపోతే వారికి నరకం కనిపిస్తుంది. అయితే వారి సమస్యను తీర్చేందుకు రైల్వే శాఖ ముందుకొచ్చింది.



**నయా రూల్స్..**

భారతీయ రైల్వే సీనియర్ సిటిజన్ ప్రయాణికులకు శుభవార్త చెప్పింది. లోయర్ బెర్త్‌ల రిజర్వేషన్ కోసం ప్రత్యేక నిబంధనలు రూపొందించింది. దీని వల్ల 60ఏళ్లు పైబడిన పురుషులు, 45 ఏళ్లు పైబడిన మహిళలు ప్రయాణించేందుకు మార్గం సుగుమం చేసింది. ఇన్నాళ్లూ దిగువ బెర్త్ దొరకక వారి పడిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని నయా రూల్స్ తెచ్చింది. సీనియర్ సిటిజన్ ఒంటరిగా లేదా మరో ఇద్దరు వ్యక్తులతో కలిసి ప్రయాణించే సమయంలో లోయర్ బెర్త్ పొందే అవకాశం కల్పించింది. అలాగే ఓ వృద్ధుడు మధ్య లేదా ఎగువ బెర్త్ పొంది దిగువ బెర్త్ అందుబాటులో ఉంటే టికెట్ కలెక్టర్‌ను సంప్రదించి బదిలీ చేసుకోవచ్చని తెలిపింది. అయితే ఇద్దరి కంటే ఎక్కువ మందితో కలిసి ప్రయాణించేటప్పుడు దిగువ బెర్త్ పొందేందుకు ఈ అవకాశం లేదు. అయితే అలా పొందేందుకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం..

**లోయర్ బెర్త్– ఇవి పాటిస్తే చాలు..**

సాధారణ సమయం సహా పండగల వేళ్లల్లో టికెట్ బుకింగ్ చేసేటప్పుడు సరైన నియమాలు పాటిస్తే వృద్ధులకు లోయర్ బెర్త్ పొందే అవకాశాలు ఉంటాయి. బుకింగ్ చేసే సమయంలో ఎలాంటి పొరపాట్లు చేయవద్దు. అలా చేస్తే సీనియర్ సిటిజన్లు సరైన సీటు పొందలేరు. బుకింగ్ చేసేటప్పుడు అన్ని విషయాలపై అప్రమత్తంగా ఉండటం అవసరం. టికెట్ బుక్ చేసే సమయంలో తప్పకుండా మీరు సీనియర్ సిటిజన్ కోటా ఎంచుకోవాల్సి ఉంటుంది. మీరు %×=జుజ% వెబ్‌సైట్ లేదా ఇతర ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల్లో రిజర్వేషన్ చేసే సమయంలో తప్పకుండా ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఈ కోటా కింద వృద్ధులకు లోయర్ బెర్త్‌లు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కొత్త నిబంధనల ప్రకారం వృద్ధులు ఒంటరిగా ప్రయణించకుండా లేదా ఇద్దరి కంటే ఎక్కువ మందితో ప్రయాణిస్తే లోయర్ బెర్త్ అవకాశం ఉండదు. అప్పుడు ఏ చేయాలంటే.. ఎక్కువ మందితో ప్రయాణించాల్సి వస్తే సీనియర్ సిటిజన్ టికెట్‌ను విడిగా బుక్ చేయడం మంచిది. దీని వల్ల వారు లోయర్ బెర్త్ పొందే అవకాశం ఉంటుంది. కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో కూడా ఇతరులతో ప్రయాణించేటప్పుడు విడిగా బుక్ చేసుకోవడం మర్చిపోవద్దు.

టికెట్ బుకింగ్ సమయంలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూసుకోండి. ముఖ్యంగా వృద్ధుల వయస్సును పూరించేటప్పుడు తప్పుగా నమోదు చేయ్యొద్దు. వారి నిజమైన వయస్సును మాత్రమే తెలపండి. తద్వారా లోయర్ బెర్త్ దొరికే అవకాశాలు ఉంటాయి. తప్పుగా నమోదు చేస్తే మీరు అవకాశాన్ని చేజేతులారా వదులుకున్నట్లే. పండగల వేళ రైళ్లలో రద్దీ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి రిజర్వేషన్ తెరిచిన వెంటనే బుక్ చేసుకోవడం ఉత్తమం. తద్వారా అందరి కంటే ముందే సీట్లు దొరికే అవకాశం ఉంటుంది. లోయర్ బెర్త్ కాకపోయినా కనీసం కన్ఫర్మ్ చేసిన బెర్త్ పొందే అవకాశాలైనా ఉంటాయి. ఏసీ క్లాస్ కంటే స్లీపర్ క్లాస్‌లో ఎక్కువ బెర్త్‌లు ఉంటాయి. కాబట్టి స్లీపర్ క్లాసులో బుక్ చేసుకోవడం వల్ల సీటు పొందడం సులభం అవుతుంది. అందుకే వీలైనంత ఎక్కువ బెర్త్‌లు ఉన్న చోటే రిజర్వేషన్ చేసుకోండి.

## ఐసీయూలో పనిచేయని ఏసీలు.. ఇళ్ల నుంచి టేబుల్ ఫ్యాన్లు తెచ్చుకుంటున్న రోగులు..!

మధ్యప్రదేశ్‌లో ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న ఓ ఆసుపత్రి లో దయనీయ స్థితి నెలకొంది. అక్కడ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ లో గత కొన్ని నెలలుగా ఏసీలు పనిచేయడం లేదు. దీంతో ఉక్కపోతకు రోగులు అల్లాడిపోతున్నారు. జబల్‌పూర్‌లోని సేత్ గోవింద్ దాస్ విక్టోరియా జిల్లా ఆసుపత్రిలో ఈ దుస్థితి నెలకొంది. రోగులు క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్నసమయంలో చికిత్స అందించే ఈ యూనిట్‌లో ఈ పరిస్థితి నెలకొనడం సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. ఉక్కపోతకు అల్లాడుతున్న రోగులు తమ ఇళ్ల నుంచి టేబుల్ ఫ్యాన్లు తెచ్చుకొని మంచాల చెంతన ఏర్పాటు చేసుకుంటున్నారు. స్థానిక మీడియా ప్రతినిధులు ఈ విషయాన్ని రాష్ట్ర ఆరోగ్య శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా.. బడ్జెట్ లేకపోవడమే ఇందుకు కారణమని వారు పేర్కొనడం గమనార్హం. నార్త్ సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభిలాష్ పాండే ఇటీవలే విక్టోరియా ఆసుపత్రిని పరిశీలించారు. ఆసుపత్రిలోని సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు. దోషులుగా తేలిన వారిని శిక్షిస్తామని రోగులకు హామీ ఇచ్చారు. మాండ్లా, దిండోరితో సహా ఇతర జిల్లాల్లోని ఆసుపత్రుల్లోనూ ఇలాంటి పరిస్థితులే కొనసాగుతు న్నాయని ఆసుపత్రి సివిల్ సర్జన్ డాక్టర్ మనీష్ మిశ్రా తెలిపారు.

### ‘యా.. యా..’ ఏంటి..?.. ఇది కాఫీ షాప్ కాదు..

# కోర్టు రూమ్.. న్యాయవాదిపై సీజేఐ ఆగ్రహం

సుప్రీంకోర్టులో ఇవాళ ఒక న్యాయవాది తీరు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్‌కు ఆగ్రహం తెప్పించింది. ఒక కేసు విచారణ సందర్భంగా సీజేఐ ఒక న్యాయవాదిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. సదరు న్యాయవాది వాదనలు వినిపించే క్రమంలో పదేపదే ‘యా.. యా..’ అనడంపై సీజేఐ విస్మయం వ్యక్తం చేశారు. ‘యా..’ అనే పదం గౌరవప్రదమైన పదం కాదంటూ సీరియస్ అయ్యారు.



‘మీరు కాఫీ షాప్‌లో లేరు.. కోర్టు రూంలో ఉన్నారు.. పదాలను జాగ్రత్తగా వాడండి.. ‘యా..’ అనే పదం అంటే నాకు, మా న్యాయమూర్తుల బెంచ్‌కు అలర్జీ. అలాంటి పదాలు వాడేందుకు మిమ్మల్ని మేం అనుమతించం’ అంటూ సీజేఐ డీవై చంద్రచూడ్ లాయర్‌కు చీవాట్లు పెట్టారు. సదరు లాయర్ 2018లో సుప్రీంకోర్టులో దాఖలైన ఓ రివ్యూ పిటిషన్‌పై వాదనలు వినిపించడం మొదలుపెట్టారు.

ఆ పిటిషన్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 32తో ముడిపడినది. భారత పౌరుల ప్రాథమిక హక్కులకు విఘాతం కలిగినప్పుడు, వారికి రాజ్యాంగ పరిహారపు హక్కును కల్పించడమే ఆర్టికల్ 32 ప్రత్యేకత. ఈ పిటిషన్‌లో ప్రతివాదిగా సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్‌ను పేరును కూడా పిటిషనర్ చేర్చారు. దీనిపై సీజేఐ చంద్రచూడ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి స్థాయి వ్యక్తి పేరును పిటిషన్‌లో ఎలా చేర్చారని ప్రశ్నించారు. వెంటనే ఆ పేరును పిటిషన్ నుంచి తొలగించాలని కోర్టు రిజిస్ట్రీని సీజేఐ ఈ క్రమంలో మరోసారి లాయర్ స్పందిస్తూ.. గతంలో ఇదే పిటిషన్‌ను నాటి సీజేఐ జస్టిస్ రంజన్ గొగోయ్ డిస్మిస్ చేశారని, తదుపరి సీజేఐ ఠాకూర్ ధర్మాసనం ఎదుట రివ్యూ పిటిషన్ వేశామని, దాన్ని కూడా డిస్మిస్ చేశారని, ఇప్పుడు వేసిన పిటిషన్‌లో అందుకే గొగోయ్‌ని కూడా ప్రతివాదిగా చేర్చామని చెప్పారు. దాంతో సీజేఐ ఈ పిటిషన్‌తో రంజన్ గొగోయ్‌కు సంబంధం లేదని, ఆయన పేరును తొలగించాలని ఆదేశించారు.

## ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు

**– బోడుప్పల్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్**

**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి సెప్టెంబరు 30:** ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు అని బోడుప్పల్ కార్పొరేషన్ సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెంగిచెర్ల గ్రామ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ కొత్త రవి గౌడ్ అన్నారు. సోమవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన మర్రి అంజిరెడ్డి పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని అంజిరెడ్డిని శాలువాతో సన్మానించి గతంలో మర్రి అంజిరెడ్డి గ్రామ పంచాయతీ సెక్రటరీ గా అందించిన సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయని నేడు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ గా పదవీ విరమణ పొందుతున్న మర్రి అంజిరెడ్డి భవిష్యత్తు కూడా బాగుండాలని ఆ భగవంతున్ని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## 2047లో వికసిత్ భారత్‌ను ఖర్గే కళ్లారా చూడాలి

హైదరాబాద్: జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల వేళ బీజేపీ, కాంగ్రెస్ అగ్ర నేతల మధ్య డైలాగ్ వార్ తీవ్రస్థాయికి చేరింది. ఎన్నికల ప్రచారంలో కాంగ్రె స్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన కామెంట్స్ తీవ్ర కలకలం రేపాయి. నరేంద్ర మోదీని గద్దె దించే వరకు చనిపోనని ఖర్గే అన్నారు. ఆయన వ్యాఖ్యలను బీజేపీ నేతలు తప్పు పట్టారు. అమిత్ షా ఏమన్నారంటే.. ఖర్గే వ్యాఖ్యలపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. ‘కశ్మీర్‌లో ఖర్గే చేసిన వ్యాఖ్యలు విద్వేషంతో కూడుకున్నవి. ఖర్గే హుందా తనంగా వ్యవహరిస్తారని భావించా. ఆయన ఇతర కాంగ్రెస్ నేతల మాదిరిగా మాట్లాడారు. మోదీపై కాంగ్రెస్ నాయకులకు ఉన్న ద్వేషం ఆ వ్యాఖ్యలను బట్టి అర్థమవుతోంది. ఆ పార్టీ నేతలకు మోదీ గురించి ఆలోచించడం తప్ప మరో ఆలోచన లేదు అని’ అమిత్ షా మండిపడ్డారు.

**కోలుకోవాలి..**

అనారోగ్యానికి గురయిన ఖర్గే కోలుకోవాలని నేను, మోదీ కోరుకున్నాం. ఆరోగ్యంతో ఉండాలని అందరం ప్రార్థిద్దాం. ఖర్గే మరికొన్ని ఏళ్లు జీవించాలి. 2047లో వికసిత్ భారత్‌ను ఖర్గే కళ్లారా చూడాలి అని అమిత్ షా పేర్కొన్నారు.

**చికిత్స పొంది..**

కశ్మీర్‌లో గల జస్ రోటాలో జరిగిన ర్యాలీలో ఖర్గే పాల్గొని ప్రసంగించారు. కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించే వరకు పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. తన వయస్సు 83 ఏళ్లు అని.. అప్పుడే తాను చనిపోనని తెలిపారు. మోదీని ప్రధాని పదవి నుంచి దింపేవరకు రాజకీయాల్లో ఉంటానని స్పష్టం చేశారు. అస్వస్థతకు గురై.. చికిత్స తీసుకున్నారు. తర్వాత ఉద్వేకంగా మాట్లాడారు.

**ప్రధాని మోదీ ఫోన్**

మరోవైపు ఖర్గే అనారోగ్యానికి గురయ్యారని తెలిసి ప్రధాని మోదీ ఫోన్ చేసి ఆరోగ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అమిత్ షా కూడా ఖర్గే కోలుకోవాలని, ఆరోగ్యంగా జీవించాలని అభిలషించారు. ప్రధాని మోదీపై చేసిన వ్యాఖ్యలను ఖండించారు.

## హర్యానా, జమ్మూకశ్మీర్‌లో అధికారం కాంగ్రెస్‌దే

**న్యూఢిల్లీ:** హర్యానాలోనూ, జమ్మూకశ్మీర్‌లోనూ అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ సీనియర్ నేత, రాజ్యసభ ఎంపీ జైరామ్ రమేష్ అన్నారు. ఇటు హర్యానా, అటు జమ్మూకశ్మీర్‌లో ప్రధాన అంశాలు, పార్టీ వైఖరిని ఏఎన్ఐకి సోమవారంనాడిచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన వివరించారు.

**జై జవాన్, జైకిసాన్, జై పహెల్వాన్**

“హర్యానాలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం. బీజేపీపై పిడుగుపాటు పడనుంది. హర్యాలోని ప్రధాన అంశం...జై జవాన్, జై కిసాన్, జై పహెల్వాన్. అక్కడ జవాన్లు, రైతులకు అన్యాయం జరిగింది. రెజ్లర్లపై వివక్ష నడుస్తోంది. హర్యానాలో కాంగ్రెస్ పార్టీ నినాదం ఇదే” అని జైరామ్ రమేష్ తెలిపారు. రైతు రుణాల మాఫీ, 50 శాతం రిజర్వేషన్ పరిమితిని తొలగించడానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. రాజ్యాంగం నిర్దేశించిన విధంగా కేంద్రం కుల గణన చేపట్టాలని కాంగ్రెస్ బలంగా చెబుతోందని తెలిపారు. కనీస మద్దతుధరకు చట్టబద్ధత కల్పించాలని తాము అడుగుతున్నామని, రైతులు డిమాండ్ చేసున్నది కూడా ఇదేనని అన్నారు. రైతులు తమ డిమాండ్‌తో చేపట్టిన నిరసనల్లో 700 మంది ప్రాణాలు కోల్పోయినప్పటికీ మోదీ మాత్రం తన మౌనం వీడలేదని తప్పుపట్టారు. మూడు సాగు చట్టాలను కేంద్ర వెనక్కి తీసుకుందని, అయితే ఎంఎస్‌పీకి చట్టబద్ధత కల్పించడం, రైతు రుణాల మాఫీ ఇంకా అలానే ఉన్నాయన్నారు.

**జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ**

జమ్మూకశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వస్తుందనే నమ్మకం తమకుందని జైరామ్ రమేష్ చెప్పారు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధించాల్సిన అవసరం ఉందన్నారు. పీడీపీతో ఎన్నికల పొత్తు అంశంపై మాట్లాడుతూ, ‘ఇండియా కూటమి’లో పీడీపీ భాగస్వామి అని, అయితే ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్‌తో కాంగ్రెస్ పొత్తు పెట్టుకుందని చెప్పారు. ఎన్‌సీ–కాంగ్రెస్ కూటమి విజయం సాధించే వాతావరణం ఉందన్నారు. భారత్ జోడో యాత్ర తర్వాత కాంగ్రెస్‌కు ఆదరణ పెరిగిందని చెప్పారు. జమ్మూకశ్మీర్‌రకు రాష్ట్ర హోదా పునరుద్ధరణే తమ ప్రధాన డిమాండ్ అని, అందుకోసం పోరాడతామని తెలిపారు.

## 125 ఏళ్లు ఆయన బతకాలి, మోదీ అంతకాలం పాలించాలి

**న్యూఢిల్లీ:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని గద్దె దింపేవరకూ తాను చనిపోనంటూ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చేసిన వ్యాఖ్యలపై మాటల యుద్ధం జరుగుతోంది. దీనిపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్యానాలో సోమవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో స్పందించారు. మల్లికార్జున్ ఖర్గే 125 ఏళ్లు బతకాలని, ప్రధాని మోదీ 125 ఏళ్లు ప్రధానిగానే ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని చెప్పారు. మల్లికార్జున్ ఖర్గే జమ్మూకశ్మీర్‌లోని కథువాలో ఆదివారం జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తుండగా అస్వస్థతకు గురయ్యారు. వేదికపై స్పృహతప్పి పడిపోతున్న తరుణంలో భద్రతా సిబ్బంది, ఇతర కాంగ్రెస్ నాయకులు ఆయన దగ్గరకు వెళ్లిపట్టుకున్నారు. కొద్దిసేపు ప్రసంగాన్ని నిలిపివేసిన అనంతరం తిరిగి ఖర్గే మాట్లాడుతూ, మోదీని గద్దె దింపేవరకూ తాను చనిపోనంటూ ఎమోషనల్ అయ్యారు. ప్రస్తుతం తన వయస్సు 83 ఏళ్లని, ఇప్పుడిప్పుడే చనిపోనంటూ వ్యాఖ్యానించారు. కాగా, ఖర్గే వ్యాఖ్యలను కేంద్ర హోం మంత్రి అమిత్‌షా సోమవారంనాడు తప్పుపట్టారు. ఖర్గే తన వ్యక్తిగత ఆరోగ్య విషయాన్ని మోదీతో ముడిపెట్టి మాట్లాడటం ఏమాత్రం హుందాగా లేదన్నారు. ప్రధాని మోదీ అంటే భయం, ద్వేషం కాంగ్రెస్‌లో గూడు కట్టుకట్టుకుందనడానికి ఇదో ఉదాహరణ అని అన్నారు. ఖర్గే చిరకాలం ఆరోగ్యంగా ఉండాలని తాను, మోదీతో సహా అంతా ప్రార్థిస్తామని, 2047 వికసిత్ భారత్‌ను ఖర్గే చూడాలని తాము కోరుకుంటున్నామని చెప్పారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com